Awareness Programme on

# "Road Safety & Traffic Awareness"

Organized by

# National Service Scheme

## 15th December, 2018

## REPORT

An Awareness Programme on 'Road Safety – Traffic Awareness' was conducted in our college on 15-12-2018 in association with Mandal legal Services Authority, Vijayawada Police, Dept. of Transport Ap. The District Sessions Judge Sri. T. Venugopala Rao was the Chief Guest on this occasion. Sri E. Meera Prasad, Deputy Transport Commissioner, Sri Mahendra CI, (Traffic) one town police station and Legal experts participated in the event and created awareness among the students. College Principal Dr. V. Narayana Rao attended the program.

Awareness Programme on

# "Road Safety & Traffic Awareness"

Organized by

## National Service Scheme

## 15th December, 2018




Inviting the Guests by Sri V. Seshagiri Rao, NSS Programme Officer




Sri T. Venugopal Rao, Judge, District Sessions honoured with a bouquet




Sri E. Meera Prasad, Deputy Transport Commissioner honoured with a bouquet






Principal Dr. V. Narayana Rao addressing the students

Students at the Programme







Speech by Sri T. Venugopal Rao, Judge, District Sessions

Guest addressing the students

# PAPER CLIPPINGS

## చిన్నపాటి నిర్లక్ష్యమే కారణం..




మాట్లాడుతున్న వేణుగోపాలరావు

**వన్‌టౌన్, డిసెంబర్ 15 (ప్రభన్యూస్):**యువత చిన్నపాటి నిర్లక్ష్యంతో చేసే పొరపాటు నిండు ప్రాణాలు బలిగొంటుందని 12 అదనపు జిల్లా న్యాయమూర్తి టి. వేణుగోపాలరావు అన్నారు. కేబియన్ కళాశాల జాతీయ సేవా విభాగం, మండల న్యాయ సేవాధికారత సంస్థ, పోలీస్ శాఖ, రవాణా శాఖ, డీఎల్‌ఎంఆర్‌ఎం సంయుక్త ఆధ్వర్యంలో రోడ్డు భద్రత - ట్రాఫిక్ అవగాహన అంశంపై కేబియన్ కళాశాల ప్రాంగణంలో సదస్సు కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన వేణుగోపాలరావు మాట్లాడుతూ యువత నిర్లక్ష్యం, అలసత్వం కారణంగానే రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయన్నారు. ఈ సందర్భంగా యువత చాలా విలువైన జీవితాన్ని కోల్పోతున్నారన్నారు. మరో ముఖ్యఅతిథిగా హాజరైన కృష్ణా జిల్లా డెప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమీషనర్ ఈ. మీరా ప్రసాద్ మాట్లాడుతూ జిల్లాలో రోడ్డు పర్మాదాల కారణంగా రోజుకు ఇద్దరు మృత్యువాత పడుతున్నారన్నారు. పోలీస్ విభాగం రోడ్డు ప్రమాదాలు నివారించేందుకు పలు చర్యలు చేపడుతుందన్నారు. ఇవి ప్రస్తుతం సత్ఫలితాలను ఇస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో వన్‌టౌన్ ట్రాఫిక్ సిఐ మహేంద్ర, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి. నారాయణరావు, కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ తూనుగుంట్ల శ్రీనివాస్ ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం అధికారి వి. శేషగిరిరావు, డీఎల్‌ఎంఆర్‌ఎం సంస్థ కన్వీనర్ వెంకట రమణారెడ్డి వందన సమర్పణ చేసారు.

విజయవాడ ఆంధ్రప్రభ Sun, 16 December 2018
epaper.prabhanews.com/c/34919939




సభలో ప్రసంగిస్తున్న వేణుగోపాలరావు

## చిన్నపాటి నిర్లక్ష్యం నిండు ప్రాణాల్ని బలిగొంటుంది

పాతబస్తీ, డిసెంబర్ 15: యువత చిన్నపాటి నిర్లక్ష్యంతో నిండు ప్రాణాలను బలి తీసుకుంటున్నారని 12 అదనపు జిల్లా న్యాయమూర్తి టీ వేణుగోపాలరావు అన్నారు. కాకరపర్తి భావనారాయణ కళాశాల జాతీయ సేవా పథకం విభాగాలు, మండల న్యాయ సేవాధికారత సంస్థ, పోలీసు శాఖ, రవాణా శాఖ, డీఎల్‌ఎంఆర్‌ఎం సంయుక్త ఆధ్వర్యంలో రోడ్డు భద్రత - ట్రాఫిక్ అవగాహన అంశంపై సదస్సును ఆ కళాశాల ప్రాంగణంలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన న్యాయమూర్తి టీ వేణుగోపాలరావు మాట్లాడుతూ యువత తమకు అన్ని తెలిసినా ఆచరణలో నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తున్నారన్నారు. రోడ్డు ప్రమాదాలకు నిర్లక్ష్యమే పెద్ద కారణాలుగా అనేక సంఘటనలు తెలియజేస్తున్నాయన్నారు. గత ఏడాది 2120 రోడ్డు ప్రమాదాలు జరిగితే అందులో 2398 మందికి గాయాలయ్యాయన్నారు. కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ తునుకుంట్ల శ్రీనివాసు తదితరులు ప్రసంగించారు. సభకు ఎన్‌ఎస్‌ఎస్ ప్రొగ్రామ్ ఆఫీసర్ వీ శేషగిరిరావు స్వాగతం పలకగా డీఎల్‌ఎంఆర్‌ఎం సంస్థ కన్వీనర్ వెంకటరమణారెడ్డి వందన సమర్పణ చేశారు. పీవో జే పాండురంగారావు, ప్రముఖులు కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

**ANDHRA BHOOMI**

## చైతన్యంతోనే ప్రమాదాల నివారణ




మాట్లాడుతున్న న్యాయమూర్తి వేణుగోపాలరావు

**చిట్టినగర్, న్యూస్‌టుడే:** యువత చిన్నపాటి నిర్లక్ష్యంతో నిండు ప్రాణాలను బలి తీసుకుంటున్నారని, ప్రమాదాల నివారణకు వారిని చైతన్యవంతం చేయాల్సిన అవసరం ఉందని న్యాయమూర్తి టి. వేణుగోపాలరావు అన్నారు. కేబీఎన్ కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ విభాగం ఆధ్వర్యంలో 'రోడ్డు భద్రత-ట్రాఫిక్‌పై అవగాహన' అనే అంశంపై శనివారం సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత తమకు అన్నీ తెలిసినప్పటికీ ఆచరణలో పెట్టకుండా నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తున్నారని అన్నారు. ప్రమాదాలకు కారణమైన వ్యక్తి ఉద్దేశపూర్వకంగా చేయకపోయినా అతన్ని శిక్షించమని చట్టాలు చెబుతున్నాయని అన్నారు. యువత చాలా విలువైన జీవితాన్ని కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించి విలువైన ప్రాణాలు కాపాడుకోవాలని సూచించారు. కృష్ణా జిల్లా డిప్యూటీ ట్రాన్స్‌పోర్టు కమిషనర్ మీరాప్రసాద్ మాట్లాడుతూ జిల్లాలో రోడ్డు ప్రమాదాల వల్ల రోజుకు ఇద్దరు మృత్యువాత పడుతున్నారని వివరించారు. వారిలో ఒకరు నగరానికి చెందిన వారిగా లెక్కలు చెబుతున్నాయని పేర్కొన్నారు. గత ఏడాది 2120 రోడ్డు ప్రమాదాలు జరిగితే అందులో 2,398 మందికి గాయాల బారిన పడ్డారని వివరించారు. రవాణా శాఖ తీసుకుంటున్న అనేక భద్రత చర్యలు వల్ల ప్రమాదాల సంఖ్య తగ్గిందని అన్నారు. శిరస్త్రాణం ధరించని వారిపై జరిమానాలు విధించడం వల్ల మంచి ఫలితాలు వస్తున్నారని తెలిపారు. జాతీయ రహదార్లకు సంబంధించి కొన్ని కఠినమైన నిర్ణయాలు తీసుకోవడం వల్ల గత నెలలో కేవలం నలుగురు మరణించారని వివరించారు. యువత సమాజాన్ని చైతన్యవంతం చేయాలని సూచించారు. వన్‌టౌన్ ట్రాఫిక్ సీఐ మహేంద్ర మాట్లాడుతూ ప్రజల భాగస్వామ్యం ఉంటేనే ప్రమాదాలను నివారించగలమని అన్నారు. ప్రిన్సిపల్ వి.నారాయణరావు మాట్లాడుతూ యువత ప్రమాదాలకు గురైతే దేశానికి చాలా నష్టం కలుగుతుందని చెప్పారు. కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ తూనుగుంట్ల శ్రీనివాస్, వెంకటరమణారెడ్డి, కృష్ణమూర్తి, అధ్యాపకులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

**EENADU**

# చిన్నపాటి నిర్లక్ష్యం నిండు ప్రాణం బలి : వేణుగోపాలరావు




**సదస్సులో మాట్లాడుతున్న జిల్లా న్యాయమూర్తి వేణుగోపాలరావు**

**ప్రజాశక్తి - భవానీపురం**

యువత చిన్నపాటి నిర్లక్ష్యంతో నిండు ప్రాణాలను బలితీసుకుంటున్నారని 12వ అదనపు జిల్లా న్యాయమూర్తి టి. వేణుగోపాలరావు అన్నారు. కెబిఎన్ జాతీయ సేవా పథకం విభాగాలు, మండల న్యాయ సేవాధికారత సంస్థ, పోలీసు శాఖ, రవాణా శాఖ, డిఎల్‌ఎంఆర్‌ఎం సంయుక్త ఆధ్వర్యంలో 'రోడ్డు భద్రత - ట్రాఫిక్ అవగాహన' అంశంపై సదస్సు ఆ కళాశాల ప్రాంగణంలో జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన న్యాయమూర్తి వేణుగోపాలరావు మాట్లాడుతూ యువత తమకు అన్ని తెలిసినా ఆచరణలో నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తున్నారన్నారు. రోడ్డు ప్రమాదాలకు నిర్లక్ష్యమే పెద్ద కారణాలుగా అనేక సంఘటనలు తెలియజేస్తున్నాయన్నారు. చట్టాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి వుండాలన్నారు. గౌరవ అతిథిగా హాజరైన కృష్ణా జిల్లా డెప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ ఈ మీరాప్రసాద్ మాట్లాడుతూ జిల్లాలో రోడ్డు ప్రమాదాల కారణంగా రోజుకి ఇద్దరు మృత్యువాత పడుతున్నారన్నారు. రవాణా శాఖ తీసుకుంటున్నటువంటి అనేక చర్యల కారణంగా ప్రమాదాల సంఖ్యను తగ్గించామన్నారు. ముఖ్యంగా హెల్మెట్ వాడకానికి సంబంధించి జరిమానాను పెంచడం వల్ల మంచి ఫలితాలు వచ్చాయన్నారు. వన్‌టౌన్ ట్రాఫిక్ సిఐ మహేంద్ర మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు ప్రభుత్వ శాఖలుగా అనేక చర్యలు చేపట్టినా ప్రజల భాగస్వామ్యం లేకుంటే పరిస్థితుల్లో మార్పు ఉండదన్నారు. యువతను ట్రాఫిక్ నిబంధలపై చైతన్యవంతం చేయడానికి పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ వి. నారాయణరావు, సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ తూనుకుంట్ల శ్రీనివాసు, ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రామ్ ఆఫీసర్ వి. శేషగిరిరావు, డిఎల్‌ఎంఆర్‌ఎం సంస్థ కన్వీనర్ వెంకటరమణారెడ్డి, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

Mon, 17 December 2018
epaper.prajasakti.com/c/34943294

# నిర్లక్ష్యంతో ప్రాణాలు బలితీసుకోవద్దు

## న్యాయమూర్తి టి. వేణుగోపాలరావు

**వన్‌టౌన్:** వాహన చోదకులు నిర్లక్ష్యంగా వాహనాలు నడపడం వల్లే చాలా ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని, నిర్లక్ష్యంతో నడిపి ప్రాణాలు బలితీసుకోవద్దని 12వ అదనపు జిల్లా జడ్జి టి. వేణుగోపాలరావు అన్నారు. కేబీఎన్ కళాశాల జాతీయ సేవా పథకం విభాగాలు, మండల న్యాయ సేవాధికారత సంస్థ, పోలీసు శాఖ, రవాణా శాఖ, డీఎల్‌ఎంఆర్‌ఎం సంయుక్త ఆధ్వర్యంలో 'రోడ్డు భద్రత - ట్రాఫిక్‌పై అవగాహన' అంశంపై కళాశాల ప్రాంగణంలో శనివారం సదస్సు జరిగింది. న్యాయమూర్తి మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలకు నిర్లక్ష్యమే పెద్ద కారణాలుగా అనేక ఘటనలు తెలియజేస్తున్నాయన్నారు.



**మాట్లాడుతున్న న్యాయమూర్తి టి.వేణుగోపాలరావు**

ప్రమాదాలకు కారణమైన వ్యక్తి ఉద్దేశ పూర్వకంగా చేయకపోయినా అతను శిక్షార్హుడని చట్టం చెబుతోందన్నారు. చట్టాలపై యువత అవగాహన పెంచుకోవాలని సూచించారు. గౌరవ అతిథి కృష్ణా జిల్లా డెప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ ఈ.మీరాప్రసాద్ మాట్లాడుతూ వాహన చోదకులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు. జాతీయ రహదారులకు సంబంధించి కొన్ని నిర్దిష్టమైన చర్యలు చేపట్టడం ద్వారా ప్రమాదాల సంఖ్య తగ్గిందన్నారు.వన్ టౌన్ ట్రాఫిక్ విభాగం సీఐ మహేంద్ర మాట్లాడుతూ ట్రాఫిక్ నిబంధనలపై యువతను చైతన్యం చేసేందుకు పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.నారాయణరావు, సెక్రటరీ అండ్ కరస్పాంటెంట్ తూనుకుంట్ల శ్రీనివాసు తదితరులు మాట్లాడారు. ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ వీఎస్‌రావు, డీఎల్‌ఎంఆర్‌ఎం సంస్థ కన్వీనర్ వెంకటరమణారెడ్డి, అధ్యాపకులు జె.పాండురంగారావు, ప్రముఖులు కృష్ణమూర్తి పాల్గొన్నారు.

సాక్షి
Sun, 16 December 2018
https://epaper.sakshi.com/c/34919984